మళ్లీ మోడీయే ప్రధాని...!

కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న డీకే అరుణ

- ఆపే శక్తి ఎవరికీ లేదు..
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటేస్తే మోరీలో వేసినట్లే..
- దేశంలో 400పైగా పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధిస్తాం
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ
- అన్ని రంగాల్లో ప్రగతిః బండారి శాంతికుమార్
- జడ్చర్ల నియోజకవర్గంలో విజయసంకల్ప యాత్ర

మహబూబ్‌నగర్ బ్యూరో/బాలానగర్/ రాజాపూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: దేశంలో మళ్లీ ప్రధానీ మోడీయే అని, దాన్ని ఆపే శక్తి ఎవరికీ లేదని, దేశంలో 400కు పైగా పార్లమెంట్ స్థానాల్లో గెలుస్తామని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో కృష్ణమ్మ క్లస్టర్ నుంచి ప్రారంభించిన విజయసంకల్ప యాత్ర షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి జడ్చర్ల నియోజకవర్గంలోకి ప్రవేశించింది. బాలానగర్, రాజాపూర్, జడ్చర్ల నుంచి మిడ్జిల్, ఊర్కొండ వరకు యాత్ర కొనసాగింది. ఈమేరకు మండల కేంద్రాల్లో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేస్తూ ప్రజలకు కేంద్రం నుంచి అమలవుతున్న పథకాలను అభివృద్ధిని వివరిస్తూ యాత్ర సాగింది. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ గత పదేండ్లలో ప్రధాని మోడీ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకే విజయసంకల్ప యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది మోడీ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. భారతీయుల 500ఏండ్ల నాటి కల రామమందిరం సాకారం చేసిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. మోడీ హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటేస్తే మోరీలో వేసినట్లే అని చెప్పారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా విషయమై స్పందించారు. మంత్రులు కేంద్రం మంత్రిని కలిసి జాతీయ హోదా విషయమై మాట్లాడినప్పుడు 60శాతం నిధులు కేంద్రం నుంచి వస్తున్నయన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ గ్యారంటీల పేరుతో కాలయాపన చేస్తుందని, 100 రోజుల్లో పథకాలు అమలు చేస్తామని చెప్పి, ఇప్పుడు కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే పథకాలు అమలవుతాయని చెబుతున్నారని విమర్శించారు. ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం పెట్టి, గ్రామాలకు బస్సులు వెళ్లకుండా చేశారని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

గెలుపే లక్ష్యంగా సాగాలిః బండారి శాంతికుమార్

రానున్న పార్లమెటర్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ పిలుపునిచ్చారు. యాత్రలో భాగంగా అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ముందుకు సాగారు. గిరిజనులతో కలిసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చినప్పనటి నుంచి 70ఏండ్లలో ఏం జరిగింతో, ఈ పదేండ్లలో ఏం జరిగిందో ప్రజలు గమనించాలన్నారు. పాలమూరు అభివృద్ధికి మోడీ అనేక నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. బీజేపీకి ఓటు వేసి దేశ ప్రగతిలో భాగం కావాలని కోరారు.
కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, ఈసీ మెంబర్ నాగూరావు నామాజీ, పద్మజారెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, నాయకులు ఏపీ మిథున్‌రెడ్డి, చిత్తరంజన్‌దాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీ శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ నాయకురాలు బాలాత్రిపుర సుందరి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితీరెడ్డి, జడ్చర్ల పట్టణాధ్యడు నాగరాజు, నాయకులు అంజి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులతో నృత్యం చేస్తున్న శాంతికుమార్

యాత్రలో పాల్గొన్న జనాలు

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బంది ఏర్పాట్లు..!

-నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.సీతారామారావు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ కే.సీతారామారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్మెంటల్ అధికారి, కళాశాల ప్రిన్సిపల్స్‌తో సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగాసాయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి భరోసా కల్పించాలన్నారు. ఈ నెల 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఇంటర్ పరీక్షలకు మొదటి సంవత్సరం 6,837 విద్యార్థులు, 2 సంవత్సరం విద్యార్థులు 7034 విద్యార్థుల కోసం 32 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. సమీక్షా సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారులు, వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్, చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న
జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.సీతారామారావు

ఆశావహుల్లో మొదలైన ఉత్కంఠ..!

పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరిని వరించేనో
ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పెబ్బేరు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక చైర్మన్ పదవి కోసం ఆశావాదుల్లో ఉత్కంఠ నెలకొంది. 2016 లో మొదటిసారి మార్కెట్ కమిటీ చైర్మన్ జర్నల్ కాగా 2020 లో ఎస్టీ మహిళ రిజర్వ్ అయ్యింది. తధానంతరం జర్నల్ మహిళ రిజర్వ్ కాగా అప్పటి మాజీ మంత్రి నిరజన్‌రెడ్డి ఒక సీనియర్ నేత కోసం చైర్మన్ పదవిని కేటాయించిన సదరు నేత సుముఖత చూపకపోవడంతో నియామకం ఆగిపోయిందనే వినికిడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని వివిధ మార్కుట్ కమిటీ పాలక వర్గాల నియామకాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది.అందులో భాగంగా పెబ్బేరు మార్కెట్ కమిటీ పాలక చైర్మన్ జర్నలనమహిళ రిజర్వ్ కేటాయించింది.ఉమ్మడిమండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమకే చైర్మన్ పదవి వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఆశావాదుల్లో రోజు రోజుకు ఉత్కంఠ పెరిగిపోతుంది. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని ప్రసన్నం చేసుకునేందుకు నాయకులు ముమ్మర ప్రయ త్నాలు చేస్తున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జర్నల్ మహిళ రిజర్వ్ కావడంతో పెబ్బేరు నుంచి రెడ్డి సామాజిక - మిగతా2లో..

పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ

ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి..!

రెవెన్యూ అధికారులతో సమీక్షలో మహబూబ్‌నగర్ కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశం

మహబూబ్‌నగర్‌బ్యూరో ఫిబ్రవరి23 ప్రభాతవార్త: ధరణి పోర్టల్‌లో పెండింగన దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు. శుక్రవారం వెబెక్స్ సమావేశం ద్వారా ఆర్డిఓలు , తాహసీల్దార్ లు, డిటిలు, సర్వేయర్‌లు, వివిధ శాఖల అధికారులతో మండలంల వారీగా ధరణి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి మీ సేవ పెండింగ్ దరఖాస్తులు, ఇసుక పెనాల్టీలు, లే అవుట్‌లు, షాదీముబారక్, కళ్యాణలక్ష్మి దరఖాస్తులపై మండలంల వారిగా సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ధరణి పోర్టల్‌లో మండలంలా వారిగా పెండింగ్ దరఖాస్తులు సమీక్షించి త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు పరిశీలించి వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ కింద ఆడబిడ్డల పెండ్లిళ్లకు స్థానిక శాసనసభ్యులతో చర్చించి పంపిణీ చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణా చేస్తూ స్వాధీనం చేసుకున్న ఇసుకను గ్రామాల్లో సిసి రోడ్లు, ప్రభుత్వ పనులకు వినియోగించుకోవాలని తహసీల్దార్‌లను కలెక్టర్ ఆదేశించారు. జడ్చర్ల మండలంలో స్వాధీనం చేసుకున్న 11 టిప్పర్‌లను డంప్ చేసుకుని ప్రభుత్వం పనులకు వినియోగించాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితా లో చేరిక మార్పులు, చేర్పులకు వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ జి.రవి నాయక్

వచ్చే పదేళ్లు కాంగ్రెస్ పార్టీదే అధికారం..!

- సీఎం రేవంత్ ఉమ్మడి జిల్లాలో 2 పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం
- కల్వకుర్తి ముద్దుబిడ్డ రేవంత్‌రెడ్డి సీఎం కావడం మన ప్రాంత అదృష్టం...
- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను బొందపెట్టాలే...
- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కల్వకుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాలోని 2 పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని కేసీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు, పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, మాజీ ఎంపీలు మందా జగన్నాథ్, మల్లురవిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ దేశానికి రాహుల్‌గాంధీయే కాబోయే ప్రధాని అని ఆయన జోస్యం చెప్పారు. కల్వకుర్తి ప్రాంత బిడ్డ రేవంత్‌రెడ్డి సీఎం కావడం మన ప్రాంత అదృష్టమని, రాబోవు రోజుల్లో ఉమ్మడి పాలమూరు జిల్లా రూపురేఖలు మారునున్నాయన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో

సమావేశంలో మాట్లాడుతున్న
రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

సన్నాహక సమావేశానికి
హాజరైన కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు

ప్రజలు కేసీఆర్‌కు ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో ప్రాంతీయ పార్టీల మనుగడ కనుమరుగువుతుందన్నారు. వచ్చే పదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీయే అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల చీకటి ఒప్పందాలను ప్రజలకు తెలియజేయాలని, బీఆర్ఎస్, బీజేపీలను మనుగడ లేకుండా చేయాలన్నారు. కార్యకర్తల శ్రమతోనే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిందని, రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసింది కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనేనని, 5ఏళ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు ప్రాజెక్టు పూర్తి చేయడంలో చిత్తశుద్ధి కనబర్చలేదని ఆయన దుయ్యబట్టారు. పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలను త్వరలోనే పూర్తి చేసి ఉమ్మడి పాలమూరును సస్యశ్యామలం చేస్తామన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని ఎవరికి కేటాయించిన పార్టీ అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పనిచేసి గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చిన్నారెడ్డి, సంపత్‌కుమార్, జెడ్పీ వైర్మన్ సరిత, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కాంగ్రెస్ నాయకులు చారకొండ వెంకటేష్, బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మల్లెపల్లి జగన్, ఆశాదీప్‌రెడ్డి శ్రీనివాస్‌గౌడ్, యాట నర్సింహ్మ, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

కల్వకుర్తి అభివృద్ధి కొరకే పార్టీ మారా...

- బీఆర్ఎస్ అసమర్థ పాలనతోనే కల్వకుర్తి వెనుకబాటు తనానికి గురైంది...
- న్యాయమైన డిమాండ్లు తీర్చాలని మంత్రికి వినతి...
- సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:కల్వకుర్తి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేందుకు పార్టీ మారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని కేసీఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ అసమర్థ పాలనతోనే కల్వకుర్తి ప్రాంతం వెనుకబాటుకు గురైందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంపై 178 కోట్లు ఖర్చు చేసిన కాలువ పనులు ఏళ్లు గడుస్తున్న నేటికి కల్వకుర్తి నియోజక వర్గానికి నీళ్లు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి రైతుల కోసం ఏ పార్టీతోనైన కోట్లాడుతానని ఆయన స్పష్టం చేశారు. రూ.40 కోట్లను వెంటనే విడుదల చేయాలని మంత్రి జూపల్లిని ఎమ్మెల్యే కసిరెడ్డి కోరారు. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్‌లు కల్వకుర్తి అభివృద్ధిని విస్మరించారన్నారు. కల్వకుర్తిలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. కల్వకుర్తి అభివృద్ధికి సంబంధించి న్యాయమైన డిమాండ్లను తీర్చాలని మంత్రికి వినతి పత్రం అందించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

అతి అనర్థమే..

- యూరియా మోతాదుకు మించి వాడితే నష్టమే..
- ఎకరాకు 2బస్తాలు..3దఫాలు
- యూరియా వాడకంపై వ్యవసాయ శాఖ అవగాహన
- రైతులకు క్షేత్ర స్థాయిలో వివరిస్తున్న అధికారులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లాలో యాసంగిలో సుమారు లక్ష ఎకరాల్లో వరి సాగు చేయడం జరిగింది. వరి సాగులో ప్రధానంగా యూరియా వాడుతారు. యూరియాను అధికంగా వాడకం వల్ల కలిగే నష్టాలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్ రైతులకు వివరించారు. ఈ మేరకు శుక్రవారం మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లిలో ఆయన క్షేత్ర స్థాయిలో పర్యటనకు వెళ్లారు. రైతులకు లాభనష్టాలపై క్షుణ్ణంగా వివరించారు. యూరియా మార్కెట్‌లో తక్కువ ధరలకే లభించడం, యూరియా వేసినప్పుడు చేను పచ్చగా రావడం వల్ల మొక్క ఆరోగ్యంగా ఉంటుందని యూరియాను అధికంగా వాడుతున్నారని కానీ అది సరైన విధానం కాదని డీఏవో రైతులకు అవగాహన కల్పించారు.

అధికంగా వాడితే కలిగే నష్టాలు..

- గాలి నీరు కలుషితం అవుతాయి.
- పైరు ఎక్కువగా ఎత్తు పెరగడం వల్ల చేను పడిపోవడానికి అవకాశం ఉంటుంది.
- చీడపీడలు ఎక్కువగా పంటపొలాలను ఆశిస్తాయి.
- ముఖ్యంగా వరిలో అగ్గి తెగులు, దోమ పోటుకు గురవుతుంది.
- పూత ఆలస్యంగా వచ్చి పంటకాలం పెరుగుతుంది. తాలు గింజలు ఏర్పడుతాయి.
- పెట్టుబడులు పెరిగి పంట దిగుబడి తగ్గుతుంది.

యూరియా వాడకం విధానం..

- మన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎరువుల సిఫార్సు ప్రకారం ఎకరాకు 40కిలోగ్రాముల నత్రజని మాత్రమే వాడాలి
- రెండు యూరియా బస్తాలను పంట కాలంలో మూడు నాలుగు దఫాలుగా వేయాలి
- పొలంలో నీరు ఉంచి యూరియా వేసుకోరాదు
- బురద,పదునులో వేసుకొని 48గంటల తర్వాత నీళ్ల పట్టాలి
- యూరియా ఒక బస్తాకు నాలుగు నుంచి 5కిలోల వేప పిండి కలిపి ఉపయోగించాలి. దీంతో వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.
- భూమిలో తగినంత తేమ లేకపోయినా సమస్యాత్మక ప్రాంత నేలల్లో రెండు నుంచి మూడు శాతం యూరియా ద్రావకాన్ని పిచికారి చేసుకుంటే రైతులు అధిక ఆదాయాన్ని పొందవచ్చని రైతులకు డీఏవో సూచించారు.

రైతులకు వివరిస్తున్న
మహబూబ్‌నగర్ డీఏవో వెంకటేశ్

యూరియా అధికంగా వాడితే నష్టాలే..

రైతులు యూరియా వేసే విధానంపై పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలి. యూరియా అధికంగా ఉపయోగించరాదు. గాలి నీరు కూడా కలుషితం అవుతాయి. తాలు ఎక్కువగా వస్తుంది. యూరియా వాడిన రెండు రోజుల వరకు చేనుకు నీళ్ల పట్టొద్దు. ఎకరాకు రెండు బస్తాల యూరియా 3-4దఫాలుగా వాడాలి. అధికంగా వాడితే నష్టం తప్పా లాభం లేదు.

- బి వెంకటేశ్,
డీఏవో, మహబూబ్‌నగర్

ప్రజా ఆరోగ్యం మెరుగుపడుటకు

ఆరోగ్య సేవలతో కృషి చేయాలి...

- 64 మంది నర్సింగ్ అధికారులకు విధుల నియామక పత్రాల అందజేత..
- డి.సి.హెచ్.ఎస్.డాక్టర్ కే.ఎన్.రమేష్‌చంద్ర

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.317 మరియు జోనల్ విధానంలో ఇటీవల ప్రభుత్వ నిర్వహించిన (స్టాఫ్ నర్సులు) నర్సింగ్ అధికారుల నియామకంలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాకు 66 మందిని కేటాయించగా 64 మంది విధుల్లో చేరినట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కే.ఎన్ రమేష్‌చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని అచ్చంపేట ఏరియా ఆసుపత్రికి 26, కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రికి 26, అమ్రాబాద్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రికి 14 మందిని కేటాయించినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖను ప్రథమంగా బలోపేతం చేయాలనే ధృక్పథంతో పనిచేస్తుందని, జిల్లాలోని ప్రజా ఆరోగ్యం మెరుగుపడుటకు ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. గతంలో కాంట్రాక్ట్ విధానంలో పనిచేసిన స్టాఫ్ నర్సులు నేడు రెగ్యులర్ నర్సింగ్ అధికారులుగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియామకం చేసిందని, ఇకపై గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మెరుగైన ఆరోగ్య సేవలు అందించుటకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ పద్మ, సీనియర్ అసిస్టెంట్లు కామేశ్వరి, అరుణాదేవీ, శ్రీదేవి తదితరులు ఉన్నారు.

నర్సింగ్ అధికారులకు విధుల
నియామక పత్రాల అందజేస్తున్న డాక్టర్ కే.ఎన్.రమేష్‌చంద్ర

ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు రాజును పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తిటౌన్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త : ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు గంధం రాజును మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయవద్దని పని ఒత్తిడి ఉన్నా ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని అధైర్యపడోద్దని చెబుతూ ఆర్థిక సహాయం చేశారు.అదేవిధంగా ఆనారోగ్యంతో బాధపడుతున్న రాగి రామచంద్రయ్యకి ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా గంధం రాజు,రామచంద్రయ్య నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.నిరంజన్ రెడ్డి వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,కౌన్సిలర్ బండారు కృష్ణ,గంధం విజయ్,ధానియాల్,రామ్ చందర్,మంద రాము ఉన్నారు.

రైతును పొట్టన పెట్టుకున్న కేంద్రం..

కొత్తకోట ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: బిజెపి కేంద్ర హర్యానా ప్రభుత్వాలు యువరైతు శుభకరణ్ సింగ్‌ను పోలీసులచే కాల్చి చంపారని సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, జిల్లా ఉపాధ్యాక్షులు బొబ్బిలి నిక్సన్ ఆరోపించారు. శుక్రవారం కొత్తకోట చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు యువ రైతు అమరవీరునికి నివాళుల ర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా పంజాబ్ బార్డర్‌లోని నిరసన చేస్తుండగా రైతు శుభకరన్ సింగ్‌ను క్రూరంగా హత్య చేశారని ఆరోపించారు. కేంద్రము రైతుల పట్ల వ్యతిరేక ద్వారనితో కొనసాగుతుందన్నారు. రైతుల హక్కులను కాలరాస్తూ గిట్టుబాటు ధరను కల్పించకుండా వ్యవహరిస్తుందని చెప్పారు. హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు కురువన్న, కార్యదర్శి నెల్లూరు కురుమన్న, యాదయ్య, శివన్న, మల్లేష్, కొండన్న, వెంకటయ్య, శ్రీను, తిమ్మన్న, బాలరాజు పాల్గొన్నారు.

వైద్యాధికారులకు సూపర్‌వైజర్లకు డాటా ఎంట్రీ ఆపరేటర్లకు హెచ్‌ఎమ్ఐఎస్ పోర్టల్ ట్రైనింగ్

వనపర్తి టౌన్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలోని వైద్యాధికారులకు సూపర్‌వైజర్లకు డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శుక్రవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జయచంద్ర మోహన్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరం నందు నవీకరించిన హెచ్ఎంఐఎస్ పోర్టల్ గురించి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం నందు లైంగిక పునరుత్పత్తి అవయవాలకు సంబంధించిన సిఫిలిస్, గనేరియా, పరీక్షల గురించి, చికిత్స గురించి రిపోర్టు గురించి వివరించడం జరిగింది. మాతా శిశు సంరక్షణ కార్య క్రమంలో భాగంగా గర్భవతుల నమోదు, ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు, వ్యాధి నిరోదక టీకాలు, గర్భిణీ పరీక్షలు, 100 శాతం సాధించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డా.శ్రీనివాసులు, డా.రామచంద్ర రావు, డా.పరిమళ, డా.మంజుల, ఎస్ఓ నర్య, డిడిఎం. వెంకట కృష్ణారెడ్డి, పాల్గొనడం జరిగింది.

నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ ఉపాధ్యక్షుడిగా సాయి కుమార్

కొత్తకోట,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త : కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన సాయి కుమార్ యాదవ్‌ను దేవరకద్ర నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ ఉపాధ్యక్షుని ఎన్నికయ్యారు. శుక్రవారం అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా సాయి కుమార్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా,రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.పార్టీ అభివృద్ధి కొరకు నావంతు కృషి ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు పి.ప్రశాంత్,కొత్తకోట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పి.మేస్త్రి శ్రీను,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు ఎన్‌జే.బోయజ్,పి.కృష్ణ రెడ్డి,కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.బీచ్ పల్లి,జేసిబి రాములు,వై.నరేందర్ రెడ్డి,ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు ముస్తాఫా, జగదీష్,గుంత రమణ,సాయిలు యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తాం...

-క్లాస్మెట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్

కల్వకుర్తి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న పేద విద్యార్థులకు క్లాస్మెట్ క్లబ్ ద్వారా ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని క్లాస్మెట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ అన్నారు. కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు క్లాస్మెట్ క్లబ్ తరుపున విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలన్నారు.లక్ష్యానికిఅనుగుణంగా చదువుతూ ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. 10వ తరగతి పరీక్షల్లో 10 పాయింట్ల సాధించిన విద్యార్థులకు బహుమతులు నగదు పురస్కారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా బాధ్యులు చిగుళ్లపల్లి శ్రీధర్, క్లబ్ అధ్యక్షులు బాదం రాఘవేందర్, కోశాధికారి రాజేందర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం ..

మల్దకల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: మండల పరిధిలోని తాటికుంట ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయ విద్యార్థులు తమ చక్కటి విద్యా బోధన చేశారు. టీచింగ్ అనుభవాలను వేదిక మీద పంచుకున్నారు. డిఈఓ జునైద్ భాష, హెచ్ ఎండిబి జ్యోతి, ఎంఈఓ ఊహ, పిఈటి పార్వతి, అటెండర్ సింధుజ, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు చారి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్వాయి లక్ష్మి నారాయణ, గోవర్ధన్ గౌడ్, గీత లక్ష్మయ్య, రవి, రాంగోపాల్, ఉషాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలను పాటిస్తూ పరీక్షల నిర్వహణ జరగాలి

వనపర్తిటౌన్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త : బోర్డు నిబంధనల మేరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా ఇంటర్ అధికారి సి.మద్దిలేటి పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణలో పాల్గొనే సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నె 28 నుంచి ఇంటర్ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 25 పరీక్షకేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.పరీక్ష కేంద్రాల్లో విద్యార్థినీ ,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తామని ఆయన అన్నారు.

ఎంపీటీసీ నరేందర్‌ను పరామర్శించిన వాకిటి శ్రీధర్

వనపర్తి టౌన్ 23 ఫిబ్రవరి ప్రభాతవార్త: ఎదుల ఎంపీటీసీ నరేందర్‌ను పరామర్శించిన భారాసా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నా ఎదుల ఎంపీటీసీ నరేందర్ ను గోపాలపేట జడ్పీటీసీ మంద భార్గవి కోటీశ్వర్ రెడ్డి తో కలిసి జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పరామర్శించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మంద భార్గవి కోటీశ్వర్ రెడ్డి 10000 రూపాయలు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కోటీశ్వర్ రెడ్డి , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లాస్యనందిత అకాలమరణం బాధాకరం..!

జడ్చర్ల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చాలా బాధాకరమని మహబూబ్‌నగర్ జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య అన్నారు. జడ్చర్లలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం లాస్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అనంరతం రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, రమేశ్, లత,మహేశ్, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ప్రణీల్‌చంద్, నాయకులు రేణుక, డానిష్, నాగరాజు, సుబాన్,వెంకటేశ్,బాలు, శ్రీను పాల్గొన్నారు.

లాస్యచిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మృతి చెందిన ఎమ్మెల్యేకు నివాళులు అర్పిస్తున్న గద్వాల ఎమ్మెల్యే

ఎమ్మెల్యే లాస్య నందిత పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: శుక్రవారం తెల్లవారు జామున హైదరాబాదులో జరిగిన రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ దివంగత మాజీ ఎమ్మెల్యే గడ్డం సాయన్న కూతురు ఎమ్మెల్యే లాస్య నందిత ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె ఆత్మకి శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి రాజశేఖర్ పాల్గొన్నారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందితకు కొత్తకోటలో ఘననివాళి

కొత్తకోట ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్య నందితకు శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపిపి గుంత మౌనిక, మల్లేష్, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషిని, విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ బీసం చెన్నకేశవ రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కోట్ల జగన్ మోహన్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి గాడీల ప్రశాంత్, శంకర సముద్రం రిజర్వాయర్ మాజీ అధ్యక్షులు మొద్దు బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, కొండారెడ్డి,హోటల్‌రాములు యాదవ్, పద్మ అయ్యన్న, చింతలపల్లి సంధ్య, రవీందర్‌రెడ్డి, ఖాజా మైనుద్దీన్, చీర్ల నాగన్న సాగర్, కోఆప్షన్ సభ్యులు వసీంఖాన్, సుజాత అద్వానీ, శ్రీను, మాజీ వార్డు సభ్యులు సుభాష్, మాజీ మార్కెట్ డైరెక్టర్లు మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, సుజాత, ఎల్ఐసి కృష్ణయ్య, 13వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జి సురేందర్ రెడ్డి, పాపాయ్య రవీందర్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ఎండి బాబా, పట్టణ ప్రధాన కార్యదర్శి వికాస్, తాహెర్ బాబా, మాదిగ జేఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు కిరణ్ మాదిగ, ఆలన్న సోషల్ మీడియా వారియర్లు మహేశ్, అమర్, జేమ్స్, కళ్యాణ్, బిఆర్ఎస్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు డా.సాజిద్ అలీ, మైనార్టీ ప్రధానకార్యదర్శి ఎండి షకీల్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ జహీర్‌లతో పాటు పట్టణ మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న నాయకులు

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలి..

సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

జిల్లా ఉన్నత పోలీసు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త : శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి,జిల్లా పోలీస్ కార్యాలయంలో గల సమావేశ మందిరం నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు భరోసా కల్పించి,పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్ల పై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి,పీడీఏస్ బియ్యం అక్రమరావాణి, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి మరియు అమ్మే వ్యక్తులతో పాటు గంజాయికి అలవాటుపడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరగాళ్లు అమాయకుల వద్ద నుండి డబ్బులు దోచుకోవడానికి కొత్త పుంతలు తొక్కుతున్నారని,సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి (బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మహిళలపై అఘాయిత్యాలను అరికట్టటానికి ఏర్పాటు చేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి పై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రాబోయే పార్లమెంటు ఎన్నికలలో సజావుగా జరిగేందుకు ప్రతిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ డిఎస్పీ జే.వెంకటేశ్వరావు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్,జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు డిస్టిక్ క్రైమ్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంలో యువత ముందుండాలి..

- డీఆర్డీఏ పీడీ, జిల్లా స్వీప్ నోడల్ అధికారి చిన్న ఓబులేష్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీఆర్డీఏ పీడీ, జిల్లా స్వీప్ నోడల్ అధికారి చిన్న ఓబులేష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఫిబ్రవరి23 ప్రభాతవార్త:పద్దెనిమిదియేళ్లు నిండిన యువతీ,యువకులు నూతనఓటరుగా నమోదుచేసుకొని తమ ఓటుహక్కు వినియోగంపై ఆసక్తి పెంచుకోవాలని నాగర్‌కర్నూల్‌జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి, పార్లమెంట్ ఎన్నికల స్వీప్ జిల్లా నోడల్ అధికారి పి.చిన్న ఓబులేష్ అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం అనే అంశంపై పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా స్వీఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఆర్డీఎ పీడీ స్వీప్ నోడల్ అధికారి చిన్నఓబులేష్ మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య దేశం, ప్రజలే ప్రభుత్వాలను ఏర్పాటుచేసే విధానంలో ఓటు హక్కు విలువైందన్నారు. ఓటుతో దేశాన్ని భవిష్యత్తును మార్చుకోవాలన్నారు.ఓటుహక్కు ప్రజలందరికి సమానంగా ఉంటుందన్నారు.నూతనంగా 18ఏళ్ల నిండిన యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని, భవిష్యత్తును మార్చుకోవాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు 01ఏప్రిల్ 2024నాటికి 18ఏళ్లనిండిన యువతీ,యువకులు నూతనఓటరుగా ఫారం6ద్వారా నమోదుచేసుకోవాలని సూచించారు.18ఏళ్లనిండిన యువతీ,యువకులు ఆన్‌లైన్‌ద్వారా కొత్తఓటర్లుగా నమోదుచేసుకునేలా అవగాహన కల్పిస్తూ తోటి వారిని ప్రొత్సహించాలని కోరారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం బూత్ లెవల్ అధికారులకు ధరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నూతనంగా ఓటరు నమోదుపై విద్యార్థులు విస్తృత అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడి ఓటర్ ప్రతిజ్ఞను చేయించి ఓటు విశిష్టత నూతన ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహన్ సుల్తానా, డీఆర్డీఎ అడిషనల్ పీడీ లక్ష్మీనారాయణ, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, లెక్చరర్ మల్లి ఖార్జున్, ఏపీడీ శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, డీఆర్డీఎ కార్యాలయ అధికారులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ లీడర్లు ..

ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో చేరికలు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసిన నేతలు..

పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

పార్టీలో చేరిన వారిలో స్వాగతం పలుకుతున్న ముఖ్యమంత్రి

కొత్తకోట ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: అధికారం ఎక్కడుంటే మేము అక్కడే అనేవారు కొందరు ఆ కొందరిలో వీరు కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలనారాయణ, బిఆర్ఎస్ 13వ వార్డు కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డితో పాటు మరి కొందరు బిఆర్ఎస్ పార్టీని వీడి శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, ఎఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్రరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వీరిని నేరుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి దగ్గరకు తీసుకెళ్లి ఆశీస్సులు ఇప్పించారు. ప్రజాపాలనలో మేము కూడా భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తకోట మరింత అభివృద్ధి చెందుతుందని భావించి వారితో కలిసి పనిచేయాలని అనుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి బాబు, గొల్లబాబు, మేస్త్రి శ్రీను, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు జరిపిస్తే కఠిన చర్యలు ..

వేముల గ్రామంలో బాలల హక్కులపై విద్యార్థులకు వివరిస్తున్న అధికారి

ఇటిక్యాల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని జోగులాంబ గద్వాల జిల్లా చైల్డ్ ప్రొటేక్షన్ అధికారి శివ వివరించారు. శుక్రవారం మండల పరిధిలోని వేముల గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు బాలల పరిరక్షణ బాలలకు ఎదురయ్యే సమస్యలు బడి బయట పిల్లలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలల చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి, బాలలపై ఎలాంటి వేధింపులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామ కమిటీ సభ్యులకు ఉంటుందన్నారు. అలాగే ఆపదలో ఉన్న బాల బాలికలు బాలల సేస్తం అయినటువంటి టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా అనాథ పిల్లలు ఉంటే కూడా మా దృష్టికి తీసుకురావాలని అదే విధంగా 0 నుండి 18 సంవత్సరాలలోపు బాల బాలికల అందరికి ఎలాంటి సమస్య వచ్చినా 1098,100 టోల్ ఫ్రీ నెంబరన కాల్ చేయాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఉన్నత పాటశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు పార్వతి, తిమ్మయ్య, చంద్రన్న, లక్ష్మినరసింహ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశావహుల్లో మొదలైన ఉత్కంఠ..!

మొదటి పేజీ తరువాయి భాగం..

వర్గానికి చెందిన 6మంది,మైనార్టీ నుంచి ఒకరు, యాపర్ల, రాంపూరం గ్రామాల నుంచి ఇద్దరు రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు. తోమాలపల్లి, తాటిపాముల గ్రామాలలో ఇద్దరు బిసి వర్గానికి చెందిన వారు ప్రయత్నాలు చేస్తున్నారనే సమాచారం. ఎలాగైనా పదవి దక్కించుకోవాలన్నా తపనతో ఎమ్మెల్యే ఎదుట ఇప్పటికే తమ అభిప్రాయాలను వెళ్లిబుచ్చారు. నాయకులు ఎమ్మెల్యే దృష్టిలో పడేందుకు తమ విదేయతను ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తుంది. అవకాశాల కోసం పార్టీలో చేరిన వారిని అందలం ఎక్కిస్తే ఊరుకునేది లేదని ఆది నుంచి పార్టీని నమ్ముకున్న వారికే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కొందరు నాయకులు చర్చించుకుంటున్నారు. ఏదేమైనా పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక చైర్మన్ పదవి ఎవరికి పరించునో వేచి చూడాలి.

నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే సతీమణి

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని 2వవార్డులో ధరూర్ మండలఎంపీటీసీ, మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ శివలీల విజయ్‌కుమార్ గృహప్రవేశానికి ఎమ్మెల్యే సతీమణి బండ్లజ్యోతి మున్సిపల్ చైర్మన్ సతీమణి బియస్ కళావతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పద్మ,వెంకటేశ్వర్‌రెడ్డి, మహిళా నాయకురాలు రాధా, రాధమ్మ, మాధవి, మంజులపాల్గొన్నారు.

మండల వ్యవసాయ అధికారులకు పురుగు మందుల డీలర్లకు శిక్షణ కార్యక్రమం

మల్దకల్,ఫిబ్రవరి23 ప్రభాతవార్త:మల్దకల్ మండలంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి పురుగు మందుల డీలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పురుగు మందుల లైసెన్స్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ట్రైనింగ్ ఇవ్వడం, వివరాలను తెలియజే

విజయవంతమైన కంటి వైద్య శిబిరం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి23 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా రిటైర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయ సర్వేపల్లి రాధకృష్ణ భవన్‌లో మెడివిజన్ హైదరాబాద్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని జిల్లా అధ్యక్షులు జే.రామచంద్రారెడ్డి ప్రారంభించారు. వైద్య శిబిరం లో 48 మంది విశ్రాంత ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు కంటి పరీక్ష లు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు అందించారు. కంట్లో శుక్లాలు ఉన్న 11 మందిని గుర్తించి వారికి హైదరాబాద్‌లోని మెడివిజన్‌లో ఉచిత ఆపరేషన్లకు తరలిస్తున్నట్లు వైద్య సిబ్బంది స్వరూప్‌రెడ్డి, జగదీష్‌లు తెలి పారు. కంటి వైద్య శిబిరం ఏర్పాట్లకు సహకరించిన మెడివిజన్ ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలను రామచంద్రారెడ్డి తెలిపారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి..

-భార్య మృతి, భర్తకు తీవ్ర గాయాలు

వెల్దండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: మండల పరిధిలోని పెద్దాపూర్ గేటు సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి క్రింద పడిన ఘటనలో భార్య మృతి చెందగా భర్తకు గాయాలైన సంఘటన గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఎస్‌ఐ రవి తెలిపిన వివరాల ప్రకారం ఊర్కొండ మండలం మాధారం గ్రామానికి చెందిన హైదరాబాద్ నుంచి కొన్‌రెడ్డి బాలస్వామి అతని భార్య జంగమ్మలు కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసా గించేవారు. కొట్రలో తమ బంధువుల వివాహానికి వెళ్తున్న క్రమంలో పెద్దా పూర్ గేటు సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి క్రింద పడటంతో భార్యభర్తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వా సుపత్రికి తరలించి జంగమ్మ, బాలస్వామిలకు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా జంగమ్మ మార్గమధ్య లో మృతి చెందినది. మృతురాలి సోదరుడు కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ద్విచక్ర వాహనం-ట్రాలీ ఆటో ఢీ

వెల్దండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: మండలంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై గల వెల్దండ సమీపంలోని దర్గా వద్ద ద్విచక్ర వాహ నం-ట్రాలీ ఆటో ఢీకొన్న సంఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న తెరుమాళ్ల గోపినాథ్ తీవ్రంగా గాయపడ్డాడు. రంగారెడ్డి జిల్లా బోయిన్‌పల్లి గ్రామానికి చెందిన గోపినాథ్ కల్వకుర్తికి వస్తున్న తరుణంలో, కల్వకుర్తి నుంచి వెల్దండకు వస్తున్న ట్రాలీ ఆటోలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గోపి నాథ్‌కు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం యెన్నమ్స్ ఆసుపత్రికి తరలిం చారు. గోపినాథ్ సోదరుడు వేణుగోపాల్ ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ బాలకృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రవి తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

భూమి పూజ చేస్తున్న దృశ్యం

వెల్దండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ముదిరాజ్ కాలనీ లో మంజూరైన సీసీ రోడ్డు పనులను శుక్రవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు బసనమోని శ్రీను ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, నాగేష్‌గౌడ్‌లు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. కార్యక్రమంలో ముదిగొండ రమేష్, బాదేపల్లి మల్లేష్, బడ్క రామకృష్ణ, శ్రీను,బొక్కల శేఖర్, పుట్టయాదయ్య, అన్నెపు శ్రీకాంత్, చంద్రశేఖర్, ఖాదర్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే మృతిపట్ల బీఆర్ఎస్ సంతాపం

- భూత్పూర్ చౌరస్తాలో ఘన నివాళి

భూత్పూర్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త: సికిందరాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత శుక్రవారం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలుకావడంతో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.భూత్పూర్ జాతీయ రహదారి కూడలిలో లాస్య నందిత చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి,ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్‌లతో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,మొహ్మద్ సాధిఖ్,గడ్డం యాద య్య, బోరింగ్ నర్సింహులు,గడ్డం రాములు,వడ్ల బ్రహ్మయ్య,సత్తూర్ సురేష్ గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్,సత్తూర్ కృష్ణయ్యగౌడ్,రాహుల్ గోపాల్,మొహ్మద్ యాసిన్,మొహ్మద్ ఆహ్మద్,బజార్ పరుశురాం,గడ్డం శ్రీనువాసులు,మాల విఠల్‌దాస్ వెంకటేష్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే జీఎంఆర్

భూత్పూర్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్),మాజీ ఎమ్మెల్యే,సీడబ్లుసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంను కలిసిన వారిలో భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఇతర నాయకులున్నారు.

విద్యార్థుకు ఫుట్‌బాల్ క్రీడ సామగ్రి పంపిణీ

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుచున్న విద్యార్థినిలకు ఫుట్‌బాల్ క్రీడ సామాగ్రిని జెడ్పి చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత, ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు డిటిడిసి నర్సింహులు ఆధ్వర్యంలో క్రీడ కిట్టు లను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ భాస్కర్ యాదవ్, హెచ్‌ఎంలు ఇమ్మానేయిల్, గోపినాథ్, పిఈటిలు, హేమవతి, స్రవంతి, ఉపా ధ్యాయులు,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి

● మహబూబ్‌నగర్ కలెక్టర్ జి.రవి నాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: ధరణి పోర్టల్‌లో పెండింగన దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు.శుక్రవారం వెబెక్స్ సమావేశం ద్వారా ఆర్‌డిఓలు,తాహసీల్దార్‌లు,డిటిలు,సర్వేయర్‌లు,వివిధ శాఖల అధికా రులతో మండలంల వారీగా ధరణి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి మీ సేవ పెండింగ్ దరఖాస్తులు, ఇసుక పెనాల్టీలు, లే అవుట్‌లు, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి దరఖాస్తులపై మండలంల వారిగా సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ధరణి పోర్టల్‌లో మండలంలా వారిగా పెండింగ్ దరఖాస్తులు సమీక్షించి త్వరగా పరిష్కారం చేయా లని ఆదేశించారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు పరిశీలించి వెంట నే పరిష్కారం చేయాలని ఆదేశించారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ కింద ఆడబిడ్డల పెండ్లిళ్లకు స్థానిక శాసనసభ్యులతో చర్చించి పంపిణీ చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణా చేస్తూ స్వాధీనం చేసుకున్న ఇసుకను గ్రామాల్లో సిసి రోడ్లు, ప్రభుత్వ పనులకు వినియోగించు కోవాలని తహసీల్దార్‌లను కలెక్టర్ ఆదేశించారు. జడ్చర్ల మండలంలో

మాట్లాడుతున్న కలెక్టర్ జి.రవి నాయక్

స్వాధీనం చేసుకున్న 11 టిప్పర్‌లను డంప్ చేసుకుని ప్రభుత్వం పను లకు వినియోగించాలని ఆదేశించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితా లో చేరిక మార్పులు, చేర్పులకు వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటికి ఇబ్బందులు రానీయొద్దు

-మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: రానున్న వేసవి దృష్ట్యా గ్రామ హ్యాబిటేషన్ వారీగా తాగునీటి సరఫరా పరిస్థితిని సమీ క్షించి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి శనివారం లోగా పంపిం చాలని అధికారులను కలెక్టర్ జి రవినాయక్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ నుంచి వెబెక్స్‌మండల గ్రామ ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు,మిషన్ భగీరథ ఏఈలు, ఎంపీవోలు, పంచాయతీ కార్య దర్శులతో కలెక్టర్ తాగునీటి సరఫరాపై సమీక్షించారు. గ్రామాల్లో తాగునీటి సోర్స్, నీటి సరఫరాపై ఎంపీడీవో,ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో తాగునీటి సరఫరాలపై పరిశీలించాలన్నారు. పైప్‌లైన్ లీకేజీలు ఉంటే సరిచేయాలన్నారు.

అందరూ అధికారులు సమన్వయంలో వేసవిలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీపీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విజయ సంకల్ప యాత్ర

విజయ సంకల్ప యాత్రకు ముఖ్యఅతిథిగా ఈటెల రాజేందర్,ప్రభాకర్ ఎడ్ల అశోక్‌రెడ్డి

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త: శుక్రవారం నాడు బిజెపి జిల్లా కార్యాలయంలో శనివారం జరగనున్న విజయసంకల్ప యాత్ర సన్నాహక సమా వేశం అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగర్ కర్నూల్ పార్ల మెంట్ ప్రభారి ఎడ్ల అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 20న కృష్ణా గ్రామంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించిన కృష్ణమ్మ (మహబూబ్‌నగర్,నాగర్ కర్నూల్,నల్లగొండ క్లస్టర్) విజయ సంకల్ప యాత్ర ఐదోరోజు దేవరకద్ర అసెంబ్లీ మీదుగా తిరుమల పల్లి గ్రామం ఖిల్లా ఘన పూర్ మండ లంలో వనపర్తి నియోజకవర్గంలోకి ప్రవేశించనున్నదని ఖిల్లా ఘనపూర్,పెద్దమందడి,వనపర్తి రూరల్ మండ లాల మీదుగా వనపర్తి పట్టణా నికి చేరుకొని అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి రోడ్ షో అనంతరం రాజీవ్ చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహిం చడం జరుగుతుందని,ఈ యాత్రకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్,శాసన మండలి సభ్యులు ఏవిఎన్,రెడ్డి,కృష్ణమ్మ,క్లస్టర్ యాత్ర ఇంచార్జ్ బంగారు శృతి హాజరు కానున్నారని నియోజకవర్గంలోని బూత్ కమిటీ,మండల మరియు జిల్లా రాష్ట్ర స్థాయినాయకులు పార్టీఅభిమానులు, సానుభూతిపరులు అన్ని వర్గాల ప్రజలు,మహిళలు,యువత పెద్ద ఎత్తున హాజరై విజయ సంకల్ప

విజయసంకల్ప యాత్ర సన్నాహక సమావేశంలో జిల్లా అధ్యక్షుడు డి నారాయణ

యాత్రను విజయవంతం చేయగలరని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి పార్లమెంట్ కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి,వనపర్తి అసెంబ్లీ యాత్ర ఇంచార్జ్ బి.శ్రీశైలం,సహఇంచార్జీ చిత్తారి ప్రభాకర్,మహిళా మోర్చా కార్య దర్శి జ్యోతి రమణ,పార్లమెంట్ కో కన్వీనర్ ప్రవీణ్,జిల్లా ఉపాధ్యక్షులు బండారుకుమారస్వామి సుమిత్రమ్మ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజ శేఖర్‌గౌడ్ కదిరి మధురాయన్న సాగర్‌విక్రమ్ ఎద్దులరవి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనులు చేయాలి

● ఎంపీపీ కృష్ణ నాయక్

ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త: అధికారులు ఎక్కడ విధులు నిర్వహించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ సమన్యాయంతో విధులు నిర్వహించాలని ఎంపీపీ కృష్ణా నాయక్ అన్నారు.శుక్రవారం మండల పరి షత్ కార్యాలయంలో బదిలీపై వెళ్లిన ఎంపీడీవో విజయ్ కుమార్ ఏపీవో సత్యనారాయణ మండల కేంద్రానికి బదిలీపై వచ్చిన ఎంపీడీవో వెంకటా చారిని మండల సిబ్బందితోపాటు పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు.ఉద్యోగులకు బదిలీలు తప్పవని ఎక్కడికి బదిలీపై వెళ్లిన ఏ పార్టీ అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల ఒత్తిడి లకు తలుగకుండా నిజాయితీగా పనులు చేస్తే ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని ఆయ న అన్నారు.ఉద్యోగులు ఒకసారితప్పుడు నిర్ణయాలుతీసుకుంటే పలు మా ర్లు అదేవిధంగా తప్పుడు నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని దీంతో ప్రతి

బదిలీపై వెళ్లిన అధికారులను సన్మానిస్తున్న దృశ్యం

ఒక్కరికి భయపడాల్సిన అవసరం వస్తుందన్నారు ఉద్యోగులు నిబద్ధ తతో పేదప్రజలకు నిజాయితీగాసేవలందించాలని సూచించారు.ఈ కార్యక్రమం లోతహసిల్దార్ పాండు నాయక్ పంచాయతీరాజ్ ఏఈ కబీర్దాస్ మండల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త: వనపర్తి విద్యుత్ సిబ్బందితో నిరంతర విద్యుత్ సరఫరా కొరకు సమావేశం అధికారుల సూచనలతో వనపర్తి జిల్లా సూపరిండెంటింగ్ ఇంజనీర్ పివి నాగేంద్ర కుమార్ మరియు ఎం నరేంద్ర కుమార్ డివిజనల్ ఇంజనీర్లు విద్యుత్తు సహాయక ఇంజనీర్లు మరియు సిబ్బందితో వనపర్తి డివిజనల్ ఇంజనీర్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సాయంత్రం 5:00 ఐదు గంటలకు తేదీ.23.2.2024 నాడు సమావేశము ఏర్పర్చి విద్యుత్తు వాడకానికి సరిపోవు ఉత్పత్తి అందు బాటులో ఉన్నందున రాబోయే రోజులలో విద్యుత్తు అంతరాయం లేకుం డా నిరంతరాయంగా సరఫరా చేయుట కొరకు ఎల్లవేళలా కృషి చేయాలని అదేవిధంగా విద్యుత్తు లైన్లో ప్రమాదాల వల్ల అంతరాయం ఏర్పడినట్ల యితే త్వరగా స్పందించి సరఫరాను పునరుద్ధరించాలని మరియు వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి యొక్క సమ స్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలియజేయడం జరిగింది. సమా వేశానికి వనపర్తి జిల్లా లోని శంకర్‌రెడ్డి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కొత్తకోట మరియు ఏశ్రీనివాసులు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వనపర్తి మరియు వివిధ మండలాల అసిస్టెంట్ ఇంజనీర్లు,సబ్ ఇంజనీర్లు, ఫోర్ మెన్లు,లైన్ ఇన్స్పెక్టర్లు, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్లు,జూనియర్ లైన్మెన్ మరియు ఆర్టిజన్స్ పాల్గొనడం జరిగింది.

విద్యుత్ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న పివి నాగేంద్ర కుమార్

సంత్ గాడ్గే బాబా ఆశయాలను నెరవేరుద్దాం

- బీసీ సమాజ్ కన్వీనర్ ఎం శ్రీనివాస్ సాగర్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త: అంటరానితనం నిర్మూలనకు మూఢనమ్మకాల బారి నుంచి సమాజాన్ని మేలుకొల్పిన గొప్ప యోధుడు కర్మయోగి సంత్ బాబా గాడ్గే అని ఆయన ఆశయాలను కొనసాగిద్దామని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ ఎం శ్రీనివాస్ సాగర్ పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ కార్యా లయంలో సంత్ బాబా 148వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా కులసంఘం ప్రతినిధులు మాట్లాడుతూ బాబా తన జీవితాంతం పరిశుభత్రకు ప్రాధాన్యత ఇచ్చి స్వచ్ఛ భారత్ కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రతి రోజు ఏదో ఒక ఊరును శుభ్రం చేసే

బాబా చిత్రపటానికి నివాకులర్పిస్తున్న బీసీ సమాజ్, కుల సంఘాల నాయకులు

వారని గుర్తు చేశారు. బాబా శ్రమదానం పల్లే స్వచ్ఛభారత్‌కు మూలాలు ఏర్పాడ్డాయని చెప్పారు. కార్యక్రమంలో ఆశన్న ముదిరాజ్, సవారీ సత్యం, పురుషోత్తం, మహేందర్, ధన్‌రాజ్, బాలచందర్, శివన్న పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో రేణుక ఎల్లమ్మ మాత విగ్రహ ప్రతిష్ట

అలంపూర్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్‌లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ మాత విగ్రహ పూజ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో రేణుక ఎల్లమ్మ మాత విగ్రహాన్ని ఆలయ నిర్వాహకులు ప్రతిష్టించారు. ఈ వేడుక కన్నుల పండుగగా జరిగింది. పట్టణ ప్రధాన వీధుల్లో మాత విగ్రహాలను భాజభజంత్రీలతో ఘనంగా ఊరేగించారు. ఈ వేడుకను తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు హాజరై అమ్మవారికి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పెద్ద కురువసోమన్న,పెద్దయ్య, పెద్దమాదన్న,నంబి హనుమంతు,అడివప్ప,ఈదన్న, బలరాము డు, నాగరాజు, మల్లికార్జున్, రామాంజనేయులు, జగన్ టైలర్, వెంకటేశ్, పూజారి, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురుపై కేసు నమోదు : రిమాండ్‌కు తరలింపు

ఇటిక్యాల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం తాగిన మైకంలో కర్నూలుకు చెందిన ఇమ్రాన్ ఖాన్ దిలీప్ కుమార్ అశోక్ అనే ముగ్గురు వ్యక్తులు ఎర్రవల్లి గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తికి అడ్డుగా వచ్చి తన బైకు ఆపి అశోక్ పై ముగ్గురు అకారణంగా అతని పై దాడి చేయడంతో దీంతో అశోక్ కుడి చెవికి రక్తగాయం కావడంలో గ్రామస్తులు వారిని పట్టుకుని ముగ్గురుని ఇటిక్యాల పోలీస్ స్టేషన్లో ఎస్సైకు అప్పగించగా ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇటిక్యాల ఎస్ఐ వెంకటేశ్ యాదవ్ తెలిపారు.

ప్రతి డీలర్ ఆన్‌లైన్ పోర్టల్లో లైసెన్స్ ఇతర వివరాలు పొందుపర్చుకోవాలి

◆జిల్లా వ్యవసాయాధికారి గోవిందు నాయక్

గద్వాల్ ప్రతినిధి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: ప్రతి డీలర్ ఆన్ లైన్‌లో లైసెన్స్, ఇతర వివరాలు పొందుపర్చుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్ అన్నారు. ఏడిఏ కార్యాలయంలో శుక్రవారం గద్వాల మండల పరిధిలో గల క్రిమిసంహారిక, పేష్టిసైడ్ డీలర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఏఓ గోవింద్ నాయక్ మాట్లాడుతూ డీలర్లు ప్రతి ఒక్కరు, ఆన్‌లైన్ పోర్టల్‌లో లైసెన్సు,ఇతర వివరాలు పొందుపరచు కొనవలెనని, అనుమతి పొందిన క్రిమిసంహారక మందులు మాత్రమే రైతులకు విక్రయించవలెనవి సూచిం చారు. ఆన్‌లైన్ ద్వారానే క్రయ విక్రయాలు జరుపుకోవాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ సంగీత, ఏఓ ప్రతాప్ కుమార్,ఉష తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ మున్సిపల్ ఫుల్ అడీషనల్ చార్జ్ కమిషనర్‌గా రాజయ్య

భూత్పూర్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపల్ కమిషనర్‌గా పదవీబాధ్యతలు చేపట్టిన బిరాజేం దర్‌రెడ్డి తన కుమారుడి వివాహం కోసం సెలవులు తీసుకోవడంతో శుక్రవారం మున్సిపల్ ఫుల్ అడీషనల్ చార్జ్ కమి షనర్‌గా ఎస్ రాజయ్య శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.

ఢిల్లీ అధికార ప్రతినిధి పదవికి రాజీనామా!

▸▸ ఎంపీ టికెట్‌కు అడ్డంకిగా ఉందని నిర్ణయం

▸▸ మీడియా సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి23, ప్రభాతవార్త: ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవికి మల్లు రవి రాజీనామా చేశారు. ఈమేరకు రాజీనామా లేఖను సీఎం రేవంత్‌రెడ్డికి అందజేసినట్లు ఆయన వెల్లడించారు. ఈమేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానం నుంచి తాను బరిలో ఉండనున్నట్లు తెలిపారు. అయితే తాను ఎంపీగా పోటీ చేసేందుకు తన పదవి అడ్డంకిగా ఉందని,అందుకే తాను రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. గతంలోనే ఢిల్లీలో అధికార ప్రతినిధి పదవి కారణంగా నాగర్‌కర్నూల్ ఎంపీగా బరిలో నిలిచే అవకాశం ఇస్తారో లేదో అనే విషయంపైవచ్చిన వార్తలనుఖండిస్తూ ఆయనస్పందించారు. అధికా రప్రతినిధి పోస్టుఉంటే ఎంపీగా పోటీ చేయొద్దా.. ఒకవేళ అలాంటి పరి స్థితి వస్తేతనకు ఢిల్లీలోఅధికార ప్రతినిధి పదవి వద్దని గతంలోనే స్పష్టం చేశారు.ఈమేరకు ఢిల్లీలో అధికార ప్రతినిధి పదవికి రాజీనామా చేశారు.

మీడియాతో మాట్లాడుతున్న మల్లు రవి

ఓటు హక్కు విలువైంది

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఫిబ్రవరి23 ప్రభాతవార్త: పద్దెనిమిదియేళ్ల నిండిన యువతీ,యువకులు నూతనఓటరుగా నమోదుచేసుకొని తమ ఓటుహక్కు వినియోగంపై ఆసక్తి పెంచుకోవాలని నాగర్‌కర్నూల్‌జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి, పార్లమెంట్ ఎన్నికల స్వీప్ జిల్లా నోడల్ అధికారి పి.చిన్న ఓబులేష్ అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో క్రమబద్ధమైన ఓటర్ల విద్యమరియు ఎన్నికల భాగ స్వామ్యం అనే అంశంపై పార్లమెంట్ ఎన్ని కల్లో భాగంగా స్వీప్ కార్య క్రమాన్ని నిర్వహించారు. డీఆర్డీఏ పీడీ స్వీప్ నోడల్ అధికారి చిన్నఓబులేష్ మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య దేశం, ప్రజలే ప్రభు త్వాలను ఏర్పాటుచేసే విధానంలో ఓటు హక్కు విలువైందన్నారు. ఓటుతో దేశాన్ని భవిష్యత్తును మార్చుకోవాలన్నారు.ఓటుహక్కు ప్రజలందరికి సమానంగా ఉంటుం దన్నారు.నూతనంగా 18ఏళ్ల నిండిన యువతీ, యువకులు తప్ప నిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని, భవిష్యత్తును మార్చుకోవాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం బూత్ లెవల్ అధికారులకు ధరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యానూతనంగా ఓటరు నమోదుపై విద్యార్థులు విస్తృత అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పల్ కమర్ షాజహన్ సుల్తానా, డీఆర్డీఏ అడిషనల్ పీడీ లక్ష్మీనారాయణ, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి,లెక్చరర్ మల్లి ఖార్జున్, ఏపీడీ శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, డీఆర్డీఏ కార్యాలయ అధికారులు తదితరులు ఉన్నారు.

విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలి

కల్వకుర్తి,ఫిబ్రవరి23 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న పేద విద్యార్థులకు క్లాస్మెట్ క్లబ్ ద్వారా ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని క్లాస్మెట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ అన్నారు. కల్వకుర్తి మండలం తాండ్ర గ్రా మంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువు తున్న 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు క్లాస్మెట్ క్లబ్ తరుపున వి ద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలన్నారు.లక్ష్యానికిఅనుగుణంగా చదువు తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.కార్యక్రమంలో క్లబ్ జిల్లా బాధ్యు లు చిగుళ్లపల్లి శ్రీధర్,క్లబ్ అధ్యక్షులు బాదం రాఘవేందర్, కోశాధికారి రాజేందర్,ఆయాపాఠశాలల ఉపాధ

బస్తీదర్శన్‌లో పాల్గొన్న కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్

రామచంద్రాపురం డివిజన్‌లో బస్తీ దర్శన్

రామచంద్రాపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మయూరినగర్, శ్రీసాయినగర్ కాలనీల్లో శుక్రవారం బస్తీ దర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ కాలనీలో దాదాపుగా సమస్యలు అన్నింటిని పరిష్కరించడం జరిగిందని, కాలనీల్లో సిసిరోడ్ల నిర్మాణానికి జోనల్ కమిషనర్ నిధులు మంజూరు చేశారని, రోడ్డు నిర్మాణానికి పరిసరాలను పరిశీలించామన్నారు. విద్యుత్ సమస్యతో సతమతమవుతున్నామని కాలనీవాసులు తనదృష్టికి తేగా సమస్యను పరిష్కరించేందుకు విద్యుత్ ఉన్నతాధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామి చేశామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాజుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, దేవేందర్‌యాదవ్, విఠల్‌రెడ్డి, వీరేశెట్టి, రమేష్‌బాబు, భాస్కర్, అంజయ్య, శంకర్‌యాదవ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ నరేష్

పాపన్నపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: అపరిచిత వ్యక్తులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్ఐ నరేష్ అన్నారు. పాపన్నపేటలో ఉన్నత పాఠశాలలో శుక్రవారం సఖి కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ కొత్తగా పరిచయం అయిన వ్యక్తులకు వారి పూర్తి వివరాలు తెలిసే వరకు అనవసర విషయాలపై చర్చించవద్దని, సోషల్ మీడియా ద్వార పరిచయం అయిన వ్యక్తుల పట్ల తస్మాత్ జాగ్రత్తగా ఉండాలన్నారు. సఖి కేంద్రాలతో కలిగే ప్రయోజనాలపై వివరించారు. ఆపత్కాలంలో ప్రజలు 100తో పాటు ఇతర అత్యవసర నంబర్లకు ఫోన్ చేసి సహాయం అందుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, ఏఎస్ఐ సంగన్న, సఖి కేంద్రం నిర్వహకులు లక్ష్మీ, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోనీస్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న విద్యార్థులు

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: పట్టణంలోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్-2 కార్యక్రమాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నారి విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభా పాటవాలను ఉపాధ్యాయులు బోధించే తమ తమ విషయాల వారిగా వెలికి తీసే ఒక సహజ ప్రక్రీయ అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల అధినేత ఈ సలోమోన్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఈ కరుణాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ అ అరుణారెడ్డి, ఆడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ జయబాలరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ విజయకుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చీకోడ్ పాఠశాలలో స్వపరిపాలన

చీకోడ్ పాఠశాలలో స్వపరిపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

పాపన్నపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: మండల పరిధిలోని చీకోడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డీఈఓగా సిద్దు, ఎంఈఓగా రిషికేశ్, ప్రధానోపాధ్యాయులుగా అక్షితలు వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజనాచారి, ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, ఆనందం జ్యోతి, పద్మ తదితరులు ఉపాధ్యాయులైన విద్యార్థులను పరిశీలించి అభినందించారు.

సమ్మక్క-సారలమ్మలకు మొక్కుల చెల్లింపు

నంగునూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : సమ్మక్క-సారలమ్మ జాతరలో ఉత్సవాల్లో భాగంగా నంగునూర్ మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు మొక్కులను చెల్లించుకున్నారు. మేడారం జాతరకు వెళ్లలేని భక్తులు ఇక్కడే నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించుకున్నారు. భక్తులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కోళ్లను, మేకలను బలిచ్చి అక్కడే కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. విందు అనంతరం భక్తులు రాత్రి సమయం వరకు ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యారు. నేడు సమ్మక్క- సారలమ్మలు వనప్రవేశం చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కాగా సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవాల్లో మొక్కుల సమర్పణలో భాగంగా మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి, బద్దిపడగ కృష్ణారెడ్డి, సంగు పురేందర్, కోల రమేష్‌గౌడ్, తిప్పని నాగేందర్, బెదురు తిరుపతి, వెంకటేశం తదితరులు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

ముగిసిన భవాని మాత జాతర ఉత్సవాలు

గ్రామంలో పల్లకి సేవ, భక్తులకు అన్నదానం

న్యాల్‌కల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: మండలంలోని రత్నాపూర్ గ్రామంలో శ్రీ భవాని మాత 24వ జాతర మహోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జాతరను పురస్కరించుకుని శ్రీభవాని మాత ఆలయంలో ఈ నెల 14వ తేదీనుంచి ఆలయంలో ప్రత్యేకపూజలు, దేవి పురాణం, భజనకార్యక్రమాలు కొనసాగుతున్న విషయం పాఠకులకు విధితమే. జాతరను పురస్కరించుకుని గురువారం రాత్రికి భాజాబజంత్రీలతో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలోని బస్వ రాజ్‌పాటిల్ నివాసంలో ఉంచి శుక్రవారం ఉదయం ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ప్రతిష్టించుకుని భజనలుచేస్తూ, మహిళలు కలశాలను తలపై ఎత్తుకుని పురవీధులగుండా భవాని మాత ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులకు పాయసంతో కూడిన అన్నదానం వితరణ చేశారు.

జాతర ఉత్సవాలకు అత్తారింటికి వెళ్లిన ఆడపడుచులు పిల్లలతో చేరుకుని ఉత్సవాల్లో పాల్గొనడంతో గ్రామంలో పండగ వాతావరణం

రత్నాపూర్‌లో భవాని మాత జాతరను పురష్కరించుకుని అమ్మవారి పల్లకి సేవ ఊరేగింపు

నెలకొంది. ఉత్సవాలకు జగదీశ్వరి మాత హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు జగదీశ్వరి మాతను దర్శించుకున్నారు. భక్తులతో అర్చకులు వీరయ్యస్వామి మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

రాత్రికి సంగీత దర్బార్...

భవానిమాత జాతరను పురస్కరించుకుని రాత్రికి ఆలయంలో సంగీత్ దర్బార్ నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు సంగీత్ దర్బార్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు

-విజేత కళాశాల కరస్పాండెంట్ గోపాల్‌రెడ్డి

గజ్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త): ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విజేత డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి ఉమాదేవి తెలిపారు. శుక్రవారం ప్రజ్ఞా గార్డెన్‌లో విజేత డిగ్రీ కళాశాల 9వ వార్షికోత్సవం వేడుకలు, తృతీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గోపాల్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు.కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో, రాజకీయంగా స్థిరపడి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చారని గుర్తుచేశారు. ఆటల పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్లకు, విద్యలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తృతీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు హుషారెత్తించే స్టెప్పులు, డీజే పాటలు, ఆకట్టుకునే నృత్యాలు,కడుపుబ్బ నవ్వించే సన్నివేశాలు, సందేశాత్మక నాటకాలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిన రాములు, యాజమాన్యం రామచంద్రారెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఆడెపు నర్సింలు, శివకుమార్‌గౌడ్, రాధాకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీగండ భేరుండ శ్రీలక్ష్మినర్సింహస్వామి ఆలయ వార్షికోత్సవం

నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం

నర్సాపూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: మండలంలోని లింగాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీగండ భేరుండ శ్రీలక్ష్మినర్సింహస్వామి 70వ వార్షికోత్సవం సందర్భంగా కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్మాణదాతలు చెంది శోభరాణి శ్రీనివాస్‌గౌడ్ దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతనమైన స్వయంభూగా వెలిసిన శ్రీగండభేరుండ లక్ష్మినర్సింహస్వామి దేవాలయం వద్ద నిర్మించిన కళ్యాణ మండపంలో భక్తులు,ప్రజలు వివాహాది వేడుకలు, పూజాది కార్యక్రమాలు నిర్వహించడానికి స్వచ్ఛందంగా కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం పేదలు, సమీప గ్రామస్తులు వివాహాది కార్యక్రమాలు, శుభకార్యక్రమాలు చేసుకోవడానికి వీలుగా ఈ కళ్యాణ మండపం నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి ప్రముఖులు, సమీప గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరిలి వచ్చి విజయవంతం చేయాలని కళ్యాణ మండప నిర్మాణ దాతలుకోరారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త: మండల పరిధి జంగరాయి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ శివకుమార్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆమె వెంట బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు, వైస్ ఎంపీపీ సత్యంగౌడ్, ప్రసాద్,జ్యోతి, శ్రీనివాస్, దయానంద్, సంజీవరెడ్డి, ప్రభాకర్‌లు ఉన్నారు.

పురాతన భవనాలతో.... తప్పని తిప్పలు

తాత్కాలిక మరమ్మతులతో సరిపెడుతున్న అధికారులు

చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త: పట్టణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు శిథిలావస్థకు చేరాయి. ఎంపీడీవో కార్యాలయం, వ్యవసాయ శాఖ, తహసీల్దార్ కార్యాలయాలు శిథిలావస్థకు చేరాయి. ప్రభుత్వ కార్యాలయాలలోకి వెళితే ఎప్పుడు, ఎక్కడి నుంచి పై పెచ్చులు ఊడి పడతాయో అని, సిబ్బందితో పాటు ప్రజలు భయపడుతున్నారు. ఈ కార్యాలయాలను నిర్మించి 25 ఎళ్లు కావస్తున్నా మరమ్మతులు చేయించలేదు. కాగా శుక్రవారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.



ఎంపీడీవో కార్యాలయంలో తాత్కాలిక మరమ్మత్తులు చేవడుతున్న అధికారులు



పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

విఠలేశ్వరస్వామికి మాజీ ఎమ్మెల్యే పూజలు

పాపన్నపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: మండలంలోని పొడిచన్‌పల్లిలో కొలువుదీరి భక్తులచే నిత్య పూజలందుకుంటునన విఠలేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డిలు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా మాజీ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు సోములు జగన్ పాల్గొన్నారు.

ఘనంగా సంత్ గాడ్గే జయంతి వేడుకలు

శ్రీ సంత్ గాడ్గే జయంతి వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

ఝరాసంగం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: స్వచ్ భారత్ పితామహులు, సంఘ సంస్కర్త సంత్ గాడ్గే బాబా 148వ జయంతి వేడుకలను కేతకి రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంత్ గాడ్గే చిత్ర పటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు, మాజీ బిసి కమిషన్ సభ్యులు సిహెచ్ దత్తు మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రజక సంఘం మండల నాయకులు శ్రీశైలం, రాజు, బహుజన సంఘర్షణ సమితి నియోజకవర్గ ఇంచార్జి రాయికోటి నర్సిములు, యూత్ సభ్యులు అశోక్ పాల్గొన్నారు.

పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త: పల్స్ పోలియో చుక్కలను 5 సంవత్సరాలోపు ఉన్న పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని మండల వైద్యాధికారి సాయి సింధూ తెలిపారు.శుక్రవారం నాడు చిన్నశంకరంపేట పట్టణంలో అంగన్‌వాడీ, ఏఎన్ఎంలకు పోలియో చుక్కలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్చి 3వ ఆదివారం నాడు తప్పకుండా పిల్లలకు పోలియో చుక్కలను వేయించాలని తల్లితండ్రులను ఆమె కోరారు. మండల వ్యాప్తంగా 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు 3800 మంది ఉన్నారని, 27 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి, ఒక్కో కేంద్రం వద్ద నలుగురు సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు హరీష్, ఉదయ్, యాదగిరిరావు, రాణి, మనోహర్, పర్యవేక్షకురాలు నిర్మల, నందిని, కూమారిలు ఉన్నారు.

చిన్నశంకరంపేటలో సిబ్బందికి శిక్షణ ఇస్తున్న వైద్యాధికారి సాయి సింధూ

సమ్మక్క సారక్క గద్దెలను దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్

సమ్మక్క సారక్క గద్దెలను దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్

హుస్నాబాద్, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త : పట్టణంలోని సమ్మక్క సారక్క గద్దెలను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న సందర్శించి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుస్నాబాద్ ప్రాంత ప్రజలు సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ పున్న లావణ్యసది, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి,ఎండి అయూబ్, తదితరులు పాల్గొన్నారు.

సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేస్తే చర్యలు తప్పవు

-మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య

మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ నర్సయ్య

గజ్వేల్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త): సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో, డ్రైనేజీలలో పడవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య తెలిపారు. శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలు సేకరించే వాహన యజమానులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టిక్ ట్యాంక్ ద్వారా వ్యర్థాలను సేకరించేటప్పుడు పిపిఈ కిట్ ధరించాలని అన్నారు. సేకరించిన వ్యర్థాలను ఎఫ్ఎస్‌టిపికి తరలించాలని, అలా కాకుండా బహిరంగ ప్రదేశాలలో లేదా మురుగు కాలువల్లో పడవేసినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ ద్వారా అట్టి వాహనాలను లైసెన్స్‌లు ఖచ్చితంగా తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా నమస్తే యాప్ ద్వారా వారి యొక్క వ్యక్తిగత వివరాలను రిజిస్టర్ చేయడంతో పాటు ప్రభుత్వం ద్వారా వచ్చే వాహన సబ్సిడీలు, బీమా సౌకర్యాల గురించి వివరించారు.

కరస్‌గుత్తి విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులకు శుక్రవారం బ్యాగులు పంపిణి చేశారు. యూత్ ఫర్ సేవ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులతో పాటు నోటు పుస్తకాలు, విద్యా సామాగ్రి అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దత్తు, ప్రశాంత్, దివ్య, శ్రీనివాస్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ప్రసన్నరాణిని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గ్యాదరి మధు, కొలన్ నరేష్, గయాజుద్దీన్, హబీబ్, లతీఫ్, గడ్డం సంతోష్ గౌడ్, చేపూరి సిద్ది రాములుగౌడ్, నజ్జు తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రుల చెంతకు చేరిన తప్పిపోయిన బాలుడు

హుస్నాబాద్, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త : మేడారం జాతర బందోబస్తు విధులు నిర్వహించేందుకు వెళ్లిన హుస్నాబాద్ హెడ్ కానిస్టేబుల్ మొగిలినాయక్ తప్పిపోయిన ఒక పిల్లవాడిని గంటల వ్యవధిలోనే తల్లితండ్రులకు అప్పగించి ప్రశంసలు పొందారు.వివరాల్లోకి వెళ్తే శుక్రవారం ఉదయం జంపన్న వాగు వద్ద విధులు నిర్వహిస్తున్న మొగిలినాయక్‌కు వరంగల్ జిల్లాకు చెందిన రెండు సంవత్సరాల బాలుడు ఏడ్చుకుంటూ కనిపించడంతో బాలున్ని వద్దకు తీసుకుని బాలుని వివరాలు తెలుసుకుని వారి తల్లితండ్రులకు సమాచారం అందించి వారి వద్దకు చేర్చడంతో ఈ ఘటన చూసిన ప్రజలు మొగిలినాయక్‌ను అభినందించారు.

పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడికి అందజేత

బాధితునికి ఫోన్ అందజేస్తున్న ఎస్ఐ మధుకర్‌రెడ్డి

మర్కుక్, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త): మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన ఎర్రబాగు రమేష్ రెండు నెలల క్రితం మొబైల్ ఫోన్‌ను పోగొటుకున్నాడు. కాగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ పోర్టర్ నమోదు చేశారు. బాధితుడు రమేష్ పోగొట్టుకున్న ఫోన్‌ను ఈనెల 21వ తేదీన దొరకబట్టి బాధితునికి అందజేసినట్లు ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితభూంరెడ్డి

దుబ్బాక, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త: మేడికేర్ ఆసుపత్రి సిద్దిపేటవారు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి తెలిపారు. శుక్రవారం దుబ్బాక పట్టణంలో ఆర్యవైశ్య భవణంలో మేడికేర్ ప్రైవేట్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించగా సుమారుగా 300మందికి పైగా ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అలాగే ఛైర్ పర్సన్ వనితభూంరెడ్డిలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ఇలాంటి వైద్య శిభిరాల్లో వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసిన మేడి కేర్ వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఇలాంటి వైద్య శిభిరాలు పట్టణంలో మరిన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఆనంద్ రాజ్, పర్శరాములు, త్రివిక్రం, రజిని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చోరీ కేసులో ఆరుగురి అరెస్ట్

నాలుగు ట్రాలీలు, ఒక ఇంజన్ స్వాధీనం

జోగిపేట సిఐ అనిల్‌కుమార్

జోగిపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:

చెడు వ్యసనాలకు అలవాటుపడి, సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో ట్రాక్టర్ ఇంజన్, ట్రాలీలు ఎత్తుకెళ్లే వారిని అరెస్ట్ చేసినట్లు జోగిపేట సిఐ అనిల్‌కుమార్ తెలిపారు. శుక్రవారం జోగిపేటలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వీరికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. చౌటకూరు మండలం శివంపేట గ్రామానికి చెందిన నరేష్, రాజు, రవికుమార్, శ్రీను, కుమార్, రవిలు ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేయటంతోపాటు ఖాళీ సమయాల్లో దొంగతనాలు చేస్తారని తెలిపారు. ఇందులో నరేష్‌కు ట్రాక్టర్ ఉండటంతోపాటు వీరు డ్రైవింగ్ చేస్తుంటారని ఆయన తెలిపారు. ముఖ్యంగా వీరు గ్రామ శివారు ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన ట్రాక్టర్ ట్రాలీలు, ఇంజన్లను ముందుగా గుర్తించి రెక్కీ నిర్వహిస్తారని, అనువైన సమయం చూసి వాటిని దొంగిలిస్తారన్నారు. ఇలా పుల్కల్ మండలంలో మూడు, సంగారెడ్డి రూరల్ పరిధిలో ఒకటి, జిన్నారం మండలంలో ఒకటి దొంగిలించారని తెలిపారు. అయితే శుక్రవారం వేకువ జామున వాహనాల తనిఖీలో భాగంగా ముదిమాణిక్యం చౌరస్తాలో తనిఖీలు

చోరీ వివరాలు తెలుపుతున్న సిఐ అనిల్‌కుమార్

చేస్తుండగా, అటుగా వస్తున్న వీరిని ట్రాక్టర్‌కు సంబంధించిన డాక్యుమెంట్స్ చూపించాలని అడుగగా, వారు పారిపోయే ప్రయత్నం చేశారని, అయితే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ఎక్కడెక్కడి నుంచి ఏమేమి ఎత్తుకెళ్లారనే వివరాలు తెలపటంతోపాటు, అన్నింటినీ అంగీకరించారని తెలిపారు. ఎత్తుకెళ్లిన నాలుగు ట్రాలీలు, ఒక ట్రాక్టర్ ఇంజన్‌ను అమ్మే ప్రయత్నం చేయగా, వీటికి సంబంధించిన డాక్యుమెంట్లు సరిగా లేకపోవటంతో ఎవరూ కొనడానికి ముందుకు రాలేదన్నారు. ఈ పరిస్థితుల్లో అన్నింటినీ కలిపి ఒక వ్యక్తికి అమ్మేందుకు మాట్లాడుకొని, వాటిని చూపించేందుకు తీసుకెళ్తుండగా వీరు దొరికిపోయారని సిఐ తెలిపారు. వీరి నుంచి నాలుగు ట్రాక్టర్ ట్రాలీలు, ఒక ట్రాక్టర్ ఇంజన్‌లను స్వాధీనం చేసుకోవటంతోపాటు ట్రాక్టర్ ట్రాలీలను ఎత్తుకెళ్లడానికి ఉపయోగించిన మరో ట్రాక్టర్ ఇంజన్‌ను సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అదుపులోకితీసుకున్న ఆరుగురిని రిమాండ్‌కు పంపనున్నట్లు సిఐ అనిల్‌కుమార్ తెలిపారు. ఇందులో పుల్కల్ ఎస్ఐ కే.శ్రీకాంత్ పాల్గొన్నారు.